క్లుప్తంగా

నేడు వైఎస్సార్ ఆసరా పంపిణీ

పుల్లలచెరువు: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో వైఎస్సార్ ఆసరా బహిరంగ సభ సోమవారం నిర్వహించనున్నట్లుగా వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం వెంకటయ్య ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు బహిరంగ సభ జరుగుతుందని, సమావేశానికి వైఎస్సార్ సీపీ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొంటారని పేర్కొన్నారు. డ్వాక్రా గ్రూపు మహిళలు తరలి రావాలని తెలిపారు.

శిల్పికి జాతీయ పురస్కారం అవార్డు

కంభం: పట్టణానికి చెందిన వేముల తిరుపతి ఆచారి అయోధ్య బాలరాముడికి పాదుకలు తయారు చేసినందుకు గాను ఆదివారం విజయవాడలో తెలుగు సంస్కృతి ట్రస్టు వారు జాతీయ పురస్కార అవార్డును అందజేశారు. అవార్డును అందజేసిన వారిలో పిట్టంపల్లె రామలింగాచారి, విశ్వబ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎస్సై అనిత

అర్ధవీడు (కంభం): స్థానిక పోలీసు స్టేషన్‌లో ఆదివారం నూతనంగా అర్ధవీడు ఎస్సైగా ఎం.అనిత బాధ్యతలు స్వీకరించారు. ఈమె బాపట్ల జిల్లా నుంచి బదిలీ పై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న నాగమల్లేశ్వరరావు ఒంగోలు దిశ పోలీసు స్టేషన్‌కు బదిలీ అయ్యారు.

దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిరస్మరణీయుడు

గిద్దలూరు రూరల్: పండిట్‌దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఎప్పటికి చిరస్మరణీయులని బీజేపీ నాయకులు పిడత రమేష్‌రెడ్డి అన్నారు. పండిట్ దీన్‌దయాళ్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ తన సిద్ధాంతాలను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గుమ్మా రాముడు, దూదేకుల బాదుల్లా, తిరుపాల్‌రెడ్డి, ముహత్తార్ సుల్తానా పాల్గొన్నారు.

సత్తాచాటిన గిద్దలూరు విద్యార్థులు



టెన్నిస్‌లో గెలుపొందిన గిద్దలూరు విద్యార్థులు

గిద్దలూరు రూరల్: గుంటూరులో నిర్వహించిన సౌత్ టెన్నిస్ టోర్నమెంట్‌లో గిద్దలూరు విశ్వభారతి స్కూల్‌లో 8 వ తరగతికి చెందిన విద్యార్థిని భావనాదేవి, కుషీత్‌లు ప్రతిభ చూపి సత్తాచాటారు. ఈ సందర్భంగా వారిని గిద్దలూరు టెన్నిస్ కోర్టు అధ్యక్షుడు డా.రంగారెడ్డి, జి.కె.మోహన్‌రెడ్డి, కోచ్ మురళిరెడ్డి అభినందనలు తెలిపారు.

అంతర్గత రోడ్లకు మరమ్మతులు


దోజర్‌తో చదును చేస్తున్న అంతర్గత రోడ్డు

దొనకండ: దొనకొండలోని ఎన్‌టీఆర్ కాలనీలో అంతర్గత రోడ్లు మరమ్మతులకు గురయ్యాయి. కాలనీవాసుల కోరిక మేరకు సర్పంచ్ కొంగలేటి గ్రేస్ రత్నకుమారి దేవానంద్ అంతర్గత రోడ్లకు మరమ్మతులు చేపట్టారు. నాలుగు రోడ్లు జేసీబీతో శుభ్రం చేసి గ్రావెల్ తోలి దోజర్‌తో చదును చేశారు. త్వరలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ సహకారంతో సిమెంట్ రోడ్లు వేయిస్తామని కాలనీవాసులకు సర్పంచ్ తెలిపారు. కాలనీవాసులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

కోటా సత్యమాంబదేవికి ప్రత్యేక పూజలు


ప్రత్యేక అలంకరణలో కోటా సత్యమాంబదేవి

బేస్తవారిపేట: మండలంలోని గొట్టిముండ్ల కోటా సత్యమాంబదేవి, బేస్తవారిపేట, పాపాయిపల్లె గ్రామాల్లోని పోలేరమ్మ ఆలయాల్లో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కోటా సత్యమాంబదేవి ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారికి అర్చనలు, సహస్రనామ, కుంకుమపూజలు, అఖండహారతి పూజలు చేశారు. పలు గ్రామాల భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు.

ఉడుములను కలిసిన ఎమ్మెల్యే అన్నా రాంబాబు


మాజీ ఎమ్మెల్యే ఉడుములను మర్యాదపూర్వకంగా కలిసిన అన్నా రాంబాబు

పొదిలి రూరల్: పొదిలి పట్టణం విశ్వనాథపురంలోని కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డి నివాసంలో ఆదివారం గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. తన నివాసానికి వచ్చిన ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు ఉడుముల స్వాగతం పలికారు. పూలమాల వేసి శాలువతో సత్కరించారు. ముందుగా స్థానిక విశ్వనాథపురంలోని ఆంజనేయస్వామి దేవస్థానం దగ్గర పొదిలి మండలం వైఎస్సార్ సీపీ నాయకులు అన్నాకు ఘన స్వాగతం పలికారు. తరువాత ఆంజనేయస్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డి నివాసానికి వెళ్లారు. అనంతరం ఉడుముల నివాసానికి వెళ్లి కొనకనమిట్ల నాయకులతో చర్చించారు. కార్యక్రమంలో మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, జిల్లా సేవదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షుడు యక్కలి శేషగిరిరావు, మాజీ ఎంపీపీ కే నరసింహారావు, కొనకనమిట్ల నాయకులు రమేష్, చలమారెడ్డి మోరా అంజిరెడ్డి, పెదవెంకటరెడ్డి, మందలపు శ్రీనివాసరెడ్డి, ఓంకారు, పిచ్చిరెడ్డి, శ్రీరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాత్ర సినిమా చూసిన తాటిపత్రి


యాత్ర సినిమా చూస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపత్రి చంద్రశేఖర్

యర్రగొండపాలెం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపత్రి చంద్రశేఖర్ ఆదివారం నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ర్యాలీగా వెళ్లి యాత్ర సినిమా చూశారు. స్థానిక తన క్యాంప్ కార్యాలయం నుంచి వారు పెద్ద ఎత్తున బయలుదేరి సినిమా హాలు వద్దకు చేరుకున్నారు. అభిమానులు అందరూ ఉచితంగా సినిమా చూసే అవకాశాన్ని ఆయన కల్పించారు. యాత్ర సినిమా నేటి వాస్తవ రాజకీయాలకు అద్దం పట్టే విధంగా ఉందన్నారు. ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీలు చేదూరి విజయ భాస్కర్, యేర్వ చలమారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, ఎస్.పోలిరెడ్డి, కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు మేడగం వెంకటరెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పి.రాములు నాయక్, సర్పంచ్ ఆర్.అరుణాబాయి, నాయకులు ఎస్.వెంకటరెడ్డి, వై.వెంకటేశ్వరరెడ్డి, బి.బాలచెన్నయ్య, పబ్బిశెట్టి శ్రీను, మురళీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన డీఎస్పీ


డీఎస్పీకి పూలమొక్క అందిస్తున్న సీఐ వెంకటేశ్వర్లు

మార్కాపురం: మార్కాపురం డీఎస్పీగా ఎం.బాల సుందరరావు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన గుంటూరు ట్రాఫిక్ విభాగంలో పనిచేస్తూ బదిలీపై మార్కాపురానికి వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన వీరరాఘవరెడ్డి అనంతపురం డీఎస్పీగా బదిలీ అయ్యారు. నూతన డీఎస్పీని సీఐ ఆవుల వెంకటేశ్వర్లు, ఎస్సైలు రెహమాన్, వెంకటేశ్వరనాయక్ తదితరులుమర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

పేదలకు దుస్తులు పంపిణీ


దుస్తులు అందిస్తున్న వాసవీ క్లబ్ ప్రతినిధులు

మార్కాపురం: వాసవీ క్లబ్ ఆదర్శ కపుల్స్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారి ఆత్మార్పణ దినం సందర్భంగా పేదలు, సాధువులకు దుప్పట్లు అందించారు. వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా వీటిని అందించినట్లు రవికుమార్ తెలిపారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ కె.రవికుమార్, కార్యదర్శి సురేష్‌బాబు, ప్రతినిధులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సొసైటీ డైరెక్టర్‌కి సన్మానం


తిరుపతిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న క్లబ్ సభ్యులు

దర్శి (కురిచేడు): రోటరీక్లబ్ ఆధ్వర్యంలో నెడ్‌క్యాప్ డైరెక్టర్‌గా నియమితులైన ఎస్టీఆర్ గ్రూప్ చైర్మన్ సానికొమ్ము తిరుపతిరెడ్డికి ఆదివారం ఘన సన్మానం జరిగింది. రోటరీ క్లబ్ అధ్యక్షుడు అలవల అంజిరెడ్డి, సెక్రటరీ మార్తుల భాస్కరరెడ్డి, ట్రెజరర్ ఎదురు వెంకటనారాయణరెడ్డి, క్లబ్ సభ్యులు రాజారెడ్డి, రమణారెడ్డి, పేరిరెడ్డి, రెడ్డిమాసు శ్రీనివాసరావు, కృష్ణారెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, సత్యనారాయణరెడ్డి, నారాయణరెడ్డి, వెలనాటి స్వాములు తదితరులు కేక్‌కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

నెడ్ క్యాప్ డైరెక్టర్ గా నియమితులైన సానికొమ్ము తిరుపతిరెడ్డిని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కపురం శ్రీనివాసరెడ్డి ఆదివారం సన్మానించారు. మండలంలోని బసిరెడ్డిపల్లె గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించి అంచలంచెలుగా ఎదిగి రాష్ట్ర నెడ్ క్యాప్ డైరెక్టర్‌గా నియమితులైనందుకు ఆయన అభినందించారు.

పిల్లలు పుస్తక పఠనం అలవర్చుకోవాలి


గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న గ్రంథపాలకుడు

ఉలవపాడు: పిల్లలు చిన్నతనం నుంచే పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని గ్రంథపాలకుడు దాసరి కోటేశ్వరరావు తెలిపారు. స్థానిక గ్రంథాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు చదవడంతో పాటు రాయడం తప్పనిసరిగా నేర్చుకోవాలన్నారు. గ్రంథాలయాలకు వచ్చి పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవాలని తెలిపారు.

ఘనంగా ప్రమాణ స్వీకార మహోత్సవం


త్రిపురాంతకం శ్రీత్రిపురాంతకేశ్వరస్వామి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు చైర్మన్, సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఈఓ

త్రిపురాంతకం: శ్రీబాలా త్రిపుర సుందరీదేవి, శ్రీపార్వతి సమేత త్రిపురాంతకేశ్వరస్వామి ఆలయాల నూతన పాలక మండలి చైర్మన్ సుబ్బారావు, సభ్యులచే ఆలయాల ఈఓ చెన్నకేశవరెడ్డి ఆదివారం ప్రమాణ స్వీకారం చేయించారు. త్రిపురాంతకం శ్రీ బాలా త్రిపుర సుందరీదేవి ఆలయం వద్ద చైర్మన్ ఇమ్మడిశెట్టి సుబ్బారావు, బత్తుల రమణ, మాటా నాగేశ్వరరావు, వేముల గురుమూర్తి, మన్నవ వెంకటేశ్వర్లు, పాతకోటి వెంకటరమణమ్మ, గోపిశెట్టి ఆదిలక్ష్మి, ఆళ్ల వెంకటేశ్వరరెడ్డి, దూపాటి విశ్వనారాయణ శాస్త్రి ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో ప్రత్యేకంగా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. విశ్వహిందూ పరిషత్ జాతీయ సంఘటన ప్రధాన కార్యదర్శి రాఘవులు, శ్రీశైలం ట్రస్ట్‌బోర్డు డైరెక్టర్ చెప్పల్లి కనకదుర్గ, ఫుడ్ కంట్రోల్ బోర్డు స్టేట్ అధికారి పూర్ణచంద్రరావు, వాసవీసత్ర సముదాయాల చైర్మన్ దేవకి వెంకటేశ్వర్లు, మార్కాపురం చెన్నకేశవస్వామి ఆలయ చైర్మన్ పెనుగొండ కేశవరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ఆర్.సుశీల వెంకటపిచ్చయ్య పాల్గొన్నారు.

14న న్యాక్ బృందం పరిశీలన

కందుకూరు రూరల్: కందుకూరు టీఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను న్యాక్ బృందం ఈ నెల 14, 15వ తేదీల్లో పరిశీలించనున్నట్లు ప్రిన్సిపాల్ ఎం.రవికుమార్ తెలిపారు. న్యాక్ బృందం కళాశాలలోని వసతులు, బోధనా పద్ధతులను పరిశీలిస్తుందన్నారు. అదే విధంగా 14వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల నుంచి పూర్వ విద్యార్థులు చెప్పే అభిప్రాయాలను అత్యంత విలువైందిగా పరిగణించి కళాశాల గ్రేడ్‌ను నిర్ణయించే అవకాశం ఉందన్నారు. కావున 14వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు న్యాక్ బృందంతో జరిగే సమావేశంలో కళాశాల పూర్వ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కళాశాలకు అభివృద్ధికి గ్రేడ్ రావడానికి సహకారం అందించాలని ప్రిన్సిపాల్ కోరారు.

నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు


బోడే నాయక్ తండా వీరాంజనేయ స్వామి ఆలయం

పెద్దదోర్నాల: మండల పరిధిలోని బోడేనాయక్ తండాలోని వీరాంజనేయ స్వామి ఆలయంలో నేటి నుంచి 15వ తేదీ వరకు నూతన శిఖర కలశ, కీర్తి ధ్వజ, పంచలోహ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా 12వ తేదీ సోమవారం గణపతి పూజ, మహానీరాజనం, మంత్ర పుష్పం, స్వామి వారి భజన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. 13వ తేదీ యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ఠ, జలాధివాసాలు కోలాట కార్యక్రమాలు, 14వ తేదీ పంచామృతాభిషేకం, మహామంగళహారతి, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని వారు తెలిపారు. 15వ తేదీ ఉదయం 8.57 నిమిషాలకు నూతన శిఖర కలశ, కీర్తి ధ్వజ, పంచలోహ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు, మహాపూర్ణాహుతి, మహాదాశ్వీరచనాలు, రాత్రికి రామ నామ సంకీర్తన జరుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ సిద్ధాంతి పత్సళ్ళ సుబ్రహ్మణ్య శివరామ శర్మ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరుతాయని పేర్కొన్నారు.

పూర్వ విద్యార్థుల కలయిక అపూర్వం


పూర్వవిద్యార్థులు

గిద్దలూరు రూరల్: పూర్వ విద్యార్థుల కలయిక అపూర్వమని పూర్వ విద్యార్థిని నంద్యాల జిల్లా ఏఓ మానం శశికళ అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 1987–88 సంవత్సరాలకు చెందిన పూర్వ విద్యార్థులంతా ఆదివారం కలిసి వారి పాతజ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలతో పాటు ప్రస్తుత జీవన విధాన శైలిపై వారు ఒకరినొకరు ఆప్యాయంగా తెలుసుకుని సంతోషాన్ని పంచుకున్నారు. పూర్వవిద్యార్థులు ఆర్‌వి కమలకుమారి, ఉపాధ్యాయినులు జి.లావణ్య, రేవతి, చంద్రలీల, సుధా, జ్యోతి, శ్రీవాణి, సుమలత, శాంతి, పుష్పవలి, ముంతాజ్, మున్ని తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి పోలేరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు


ప్రత్యేక అలంకారంలో పోలేరమ్మ అమ్మవారు

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణ శివారులోని అల్లూరి పోలేరమ్మ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు వెంకటేశ్వర్లు అమ్మవారిని ప్రత్యేకంగా అకంకరించి, కుంకుమార్చన, అభిషేకాలు చేశారు. ఆలయ ఆవరణలోని పుట్ట, నాగ శిలలకు ప్రత్యేక పూజలను భక్తులు నిర్వహించారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో పొంగళ్లు వండి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. భక్తులకు ఏర్పాట్లను ఆలయ ఈవో చెన్నకేశవరెడ్డి, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది శ్రీధర్ రెడ్డి తదితరులు పర్యవేక్షించారు.

ఘనంగా సరస్వతీ దేవి విగ్రహావిష్కరణ

జరుగుమల్లి: మండల కేంద్రమైన జరుగుమల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆదివారం పూర్వ విద్యార్థులు సరస్వతీ దేవి విగ్రహాన్ని ఆవిష్కరించారు. 1980–81 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సహకారంతో సరస్వతి దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పలు ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.


సంఘీభావం తెలుపుతున్న వారితో నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపత్రి చంద్రశేఖర్

వైఎస్సార్ సీపీలోనే ఉన్నాం

- తాటిపత్రికి సంఘీభావం తెలిపిన గణపవరం వాసులు

యర్రగొండపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రానికి మరో సారి నాయకత్వం వహించాలని ప్రజలు కోరుకుంటున్నారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం స్థానిక తాటిపర్తి క్యాంప్ కార్యాలయంలో త్రిపురాంతకం మండలంలోని గణపవరానికి చెందిన 50 మంది ఆదివారం మాట్లాడారు. తాము వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నామని, తాము పార్టీ మారామని కొంతమంది చేస్తున్న ప్రచారం ఇబ్బందికరంగా ఉందని తెలిపారు. ఆయన మాట్లాడుతూ జగనన్న నుంచి పేదలను ఎవరూ విడదీయలేరని, వారి గుండెల్లో ఆయనను పదిలంగా దాచుకున్నారన్నారు. గత 5 సంవత్సరాల కాలంలో అన్ని వర్గాల పేద ప్రజలకు జగన్‌మోహన్‌రెడ్డి మేలు చేయడం వల్లనే తిరిగి ఆయనను రాష్ట్ర ప్రజలు సీఎం చేసుకోవటానికి సిద్ధమవుతున్నారన్నారు. మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయరెడ్డి ఆధ్వర్యంలో గణపవరానికి చెందిన లాగ బాలగురవయ్య, పెద్దపుల్లయ్య, రాములు, పగడాల రాజయ్య, దాసరి పెద్ద నారాయణ, ఆదినారాయణ, పోలేపల్లి పెద్దగోవిందయ్య, చిన గోవిందయ్య, మాచర్ల ఆదాము, త్రిపురయ్య, పోలులతోపాటు 50 మంది వైఎస్సార్ సీపీలో ఉన్నట్లు ప్రకటించారు.

ఘనంగా వాసవీ మాతకు పూజలు


వాసవీ మాత పూజలో పాల్గొన్న భక్తులు

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణంలోని రాజాజీ వీధిలో కొలువై ఉన్న వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆత్మార్పణ దినం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం వాసవీ మాతకు కుంకుమార్చన, అభిషేకాలు చేశారు. పెనుగొండ నుంచి తెప్పించిన 108 పంచ లోహ విగ్రహాలు, పూజా సామగ్రిని ఆలయానికి అందజేశారు. సాయంత్రం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి నగరోత్సవం నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, రామడుగు రమేష్, ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ద్విచక్ర వాహనాలు ఢీ.. నలుగురికి గాయాలు


ప్రమాదంలో గాయపడిన అచ్చయ్య


ప్రమాదంలో గాయపడిన రాణి


ద్విచక్రవాహన ప్రమాదంలో గాయపడ్డ కోటేశ్వరరావు

ముండ్లమూరు: మండలంలోని పెద ఉల్లగల్లు వద్ద ఆదివారం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ముగ్గురికి గాయాలయ్యాయి. మండలంలోని కెల్లంపల్లి గ్రామానికి చెందిన దెయ్యాల రాణి, అచ్చయ్య, భార్యాభర్తలు ద్విచక్ర వాహనంపై దర్శి వైపు వెళ్తున్నారు. మార్గ మధ్యలో దర్శి – అద్దంకి ప్రధాన రహదారిలో పెద ఉల్లగల్లు వద్ద పసుపుగల్లు గ్రామానికి చెందిన వడియాల అబ్రహం ద్విచక్ర వాహనంపై దర్శి నుంచి స్వగ్రామం వస్తున్నాడు. రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీ కొనడంతో ముగ్గిరికి గాయాలయ్యాయి. వారిని 108 వాహనంలో దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

దర్శి (కురిచేడు): ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ఒకరికి గాయాలైన సంఘటన మండలంలోని రాజంపల్లి బీఈడీ కళాశాల వద్ద ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. మండలంలోని తిమ్మాయిపాలెం గ్రామానికి చెందిన కోటేశ్వరరావు తన ద్విచక్రవాహనంపై పొదిలి వెళ్లి పనులు ముగించుకుని స్వగ్రామానికి తిరుగు ప్రయాణమయ్యాడు. రాజంపల్లి దాటగానే ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనం, కోటేశ్వరరావు ద్విచక్రవాహనం ఢీకొట్టుకున్నాయి. ఈ ఘటనలో కోటేశ్వరరావుకు ముక్కు, నోటి వెంట రక్తం వస్తుంది. తలలో ఇంటర్నల్‌గా దెబ్బలు తగిలి ఉండవచ్చని వైద్యులు అనుమానిస్తున్నారు. 108కి సమాచారం అందించటంతో సిబ్బంది శ్రావణి, కాజా మస్తాన్‌లు ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ పరీక్షలు జరిపిన వైద్యులు ఒంగోలు రిమ్స్‌కు తరలించాలని సూచించటంతో 108లో ఒంగోలు తరలించారు.

ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎంపిక


ఉద్యోగ సంఘం నూతన కమిటీ

దర్శి (కురిచేడు): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం దర్శి తాలూకా కమిటీ ఎన్నిక ఆదివారం ఏకగ్రీవంగా జరిగింది. స్థానిక శ్రీప్రశాంత హైస్కూల్ ఆవరణలో జిల్లా ఎన్నికల అధికారులు ఈ విజయభాను, పాండురంగా రెడ్డి సమక్షంలో 20 మందితో కూడిన నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా ఎస్వీ సుబ్బారెడ్డి, కార్యదర్శిగా మస్తాన్ నాయక్, ట్రెజరర్‌గా జి. శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షునిగా డాక్టర్ ఎస్. సక్రునాయక్, 16 మంది కమిటీ సభ్యలను ఎన్నుకున్నారు.

ఉత్తమ ఉద్యోగులకు సన్మానం

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంసపత్రాలు అందుకున్న మందిని నూతన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మండలంలోని చందలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీహెచ్‌ఈఓ జి. శ్రీనివాసరావు, ల్యాబ్ టెక్నీషియన్ మెండెం వసంత కుమార్, సీహెచ్‌ఓ దయమనిలను సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వరకుమార్, ఉపాధ్యక్షుడు మసూద్ అలీ, రామ్మోహన్, ఉద్యోగ సంఘం సభ్యులు పాల్గొన్నారు.